

విద్యార్థులకు రూ.2 లక్షల స్కాలర్‌షిప్ పంపిణీ



స్కాలర్‌షిప్‌లు పంపిణీ చేస్తున్న కృష్ణ

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావు పేటలోని అళక్కి వెంకటరామయ్య సత్రంలో గురువారం ఒక్కొక్కరికి రూ.5 వేలు చొప్పున 40 మంది పేద విద్యార్థులకు రూ 2 లక్షలు పంపిణీ చేశారు. ఈ చెక్కులను అనువంశిక ధర్మకర్త అళకి కృష్ణ విద్యార్థులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో సత్రం ఇఒ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్, బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు చర్ల రామారావు, రావులపర్తి విజయ్, వేద పండితులు, సత్రం సిబ్బంది పాల్గొన్నారు.

చెరువుల భూములపై అధికార నేతల కన్ను

- తరతరాలుగా సాగుచేసుకుంటున్న దళితనులను తరిమమేసేందుకు యత్నాలు



కోదాడలో రైతులు సాగు చేసుకుంటున్న చెరువు భూములు ఇవే

ప్రజాశక్తి-కాకినాడ ప్రతినిధి

కాకినాడ జిల్లాలో మంత్రి దాడిశెట్టి రాజా ప్రాతినిథ్యం వహిస్తున్న తుని నియోజకవర్గ పరిధి తొండంగి మండలం కోదాడలో అనేకేళ్లుగా దళితులు సాగు చేసుకుంటున్న చెరువు భూములపై కొందరి అధికార పార్టీ నేతల కన్ను పడింది. ఎలాగైనా ఆ భూములను తమ చేతుల్లోకి తీసుకోవడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు. పోలీసులు, రెవెన్యూ అధికారుల సహకారంతో కుట్రలు పన్నుతున్నారు.

తొండంగి రెవెన్యూ పరిధిలోని సర్వే నెంబరు 1లో 103 ఎకరాల చెరువు భూములను కొత్త కోదాడ, పాత కోదాడ, కాలనీ కోదాడ, కొమ్మనాపల్లి గ్రామాలకు చెందిన సుమారు 500 మంది రైతులు మూడు తరాల నుంచి సాగు చేసుకుంటున్నారు. పూర్వపు రోజుల్లో ఈ చెరువు నీటితో చుట్టుపక్కల గ్రామాల భూముల్లో పంటలను సాగు చేసేశారు. అనంతరం పంపా రిజర్వాయర్ ఏర్పాటు, పిబిసి కాలువ అందుబాటులోకి రావడంతో చెరువు నీరు అవసరం లేకుండా పోయింది. అప్పటి నుంచి ఈ చెరువు భూమిని దళితులు సాగు చేసుకుంటున్నారు.

నకిలీ డాక్యుమెంట్లతో ఆక్రమణకు యత్నాలు

దళితులు సాగుచేసుకుంటున్న ఈ భూములను అనపర్తి నియోజకవర్గానికి చెందిన కొందరు బడాబాబులు నకిలీ డాక్యుమెంట్లను సష్టించారని రైతులు చెబుతున్నారు. అధికార పార్టీ ముఖ్య నేతల అండదండలు, పోలీసులు, రెవెన్యూ అధికారుల సహకారంతో ఈ భూములను కాజేసేందుకు కుట్రపన్నుతున్నారని చెబుతున్నారు. ఈ భూముల్లో 48 ఎకరాలు తమవేనంటూ దస్తావేజులు చూపుతున్నారు. దీనిని రైతులు ప్రతిఘటిస్తున్నారు. సిపిఎం, ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఆందోళనకు సిద్ధపడ్డారు. దీంతో అధికార పార్టీ నేతల ఒత్తిడితో పోలీసులు బెదిరింపులకు దిగుతున్నారు. చెరువు భూముల్లోకి వెళితే కేసులు పెడతామని హెచ్చరిస్తున్నారు. అందుకు రెవెన్యూ అధికారుల సైతం వత్తాసు పలుకుతున్నట్లు దళితులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



ఎన్నో ఏళ్లుగా సాగు చేసుకుంటున్నాం

మా తాతలకాలం నుంచి గ్రామానికి చెందిన చెరువు భూములను అందరూ కలిసికట్టుగా సాగు చేసుకుంటున్నాం. ఇప్పుడు ఉన్నట్టుండి ఈ ప్రభుత్వ భూమికి నకిలీ డాక్యుమెంట్లు సృష్టించి తమ దేనంటూ కొందరు వ్యక్తులు వస్తున్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు స్పందించాలి. ఎన్నో ఏళ్లుగా సాగుచేసుకుం టున్న ఈ భూములకు సంబంధించి తమకు పట్టాలు ఇవ్వాలి.

- బూర్తి లోవరాజు, దళిత రైతు, కోదాడ



బెదిరింపులు సరికాదు

అనేక ఏళ్లుగా దళిత రైతులు సాగు చేసుకుంటున్న భూములను నకిలీ డాక్యుమెంట్లతో కొందరు ఆక్రమించేందుకు ప్రయత్నించడం శోచ నీయం. నకిలీ డాక్యుమెంట్లను తయారుచేసిన అధికారులపై కలెక్టర్ చర్యలు తీసుకోవాలి. పోలీ సులు, రెవెన్యూ అధికారుల బెదిరింపులను నిలుపుదల చేయాలి.

- ఎం.రాజశేఖర్, సిపిఎం జిల్లా కన్వీనర్, కాకినాడ

రైతులకు అండగా పోరాడుతాం

చెరువు భూములను ఆక్రమించు కోవాలని చూస్తే దళిత రైతుల పక్షాన నిలిచి పోరాటాలు మరింత ఉధృతంగా కొనసాగిస్తాం. ఇప్పటికే తహశీల్దార్, ఆర్‌డిఒలకు వినతిపత్రాలు అందించాం. తక్షణమే రెవెన్యూ అధికారులు స్పందించి ఆక్రమణ ప్రయత్నాలను అడ్డుకుని సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వాలి.

- జి.అప్పారెడ్డి, జిల్లా కార్యదర్శి, ఎపి రైతు సంఘం





ప్రథమ చికిత్స కేంద్రాల భవనాన్ని ప్రారంభిస్తున్న కలెక్టర్ కృతికా శుక్లా

మౌలిక వసతుల కల్పనలో రాష్ట్రంలోనే

అగ్రగామిగా రెడ్‌క్రాస్

ప్రజాశక్తి - కాకినాడ

విభిన్నమైన సేవలతో రాష్ట్రంలోనే అగ్రగామిగా ఉన్న రెడ్‌క్రాస్ కాకినాడ జిల్లా శాఖ మౌలిక వసతుల నిర్మాణంలో కూడా అద్భుతమైన ప్రగతి సాధించడంపై రెడ్ క్రాస్ జిల్లా శాఖ అధ్యక్షులు, కలెక్టర్ కృతిక శుక్లా హర్షం వ్యక్తం చేశారు. రూ.35 లక్షల వ్యయంతో కాకినాడ గాంధీనగంలోని రెడ్ క్రాస్ ప్రాంగణంలో నిర్మించిన మూడంతస్తుల పార్కింగ్ సముదాయం, ప్రకతి వైపరీత్యాల నిర్వహణ ప్రథమ చికిత్స కేంద్రాల భవనాన్ని కలెక్టర్ గురువారం ప్రారంభించారు. అనంతరం రిలయన్స్ సంస్థ వారు బహూ కరించిన రూ.8 లక్షల విలువైన అంబులెన్సును సంస్థ ప్రతినిధి పి.సుబ్ర హ్మణ్యం కలెక్టర్‌కు అందజేశారు. కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా రెడ్‌క్రాస్ సంస్థ బ్లడ్ బ్యాంకు తలసీమియా సేవా కేంద్రం, వృద్ధాశ్రమం విభిన్న ప్రతిభావంతుల పాఠశాలల వంటి ఉన్నత సేవా సంస్థలను నిర్వహిస్తూ మౌలిక వసతుల కల్పనకు కృషి చేస్తున్న సంస్థ చైర్మన్ వైడి.రామారావు, పాలకవర్గ సభ్యులను అభినందించారు. భవిష్యత్తులో చేపట్టబోయే మరిన్ని సేవాకార్యక్రమాలుకు కూడా తన సహకారం ఉంటుందన్నారు నూతన అంబులెన్సును రెడ్‌క్రాస్ అత్మబంధు వాహన సేవలకు ఉపయోగించనున్నట్టు వైడి రామారావు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రెడ్‌క్రాస్ సంస్థ ఇంజినీరు, పాలకవర్గ సభ్యులు ఎస్‌విఎం చంద్రశేఖర్, నిర్మాణంలో పాలుపంచుకున్న వారిని నూతన వస్త్రాలతో సత్కరించారు. కార్యక్రమంలో సంస్థ కార్యదర్శి కె.శివకుమార్, పాలకవర్గ సభ్యులు ఎన్.భానుమతి ఎం.విశ్వేశ్వర రావు వైద్యులు పి.దుర్గ రాజు, వి.రామకృష్ణ పరాశర, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు మున్సిపల్ కౌన్సిల్ సమావేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మున్సిపల్ కౌన్సిల్ సాధారణ సమావేశం ఈనెల 31వ తేదీ ఉదయం 11 గంటలకు ప్రారంభమవుతుందని మున్సిపల్ కమిషనర్ జె సురేంద్ర తెలిపారు. మున్సిపల్ చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగే ఈ సమావేశంలో అజెండా లోని 23 అంశాలపై, కాంట్రాక్టు కమిటీ సమావేశంలో మూడు అంశాలపై చర్చ జరుగుతుంద న్నారు. ప్రజా ప్రతినిధులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది సకాలంలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు.



సమావేశంలో మాట్లాడుతున్న రాజశేఖర్

బిజెపి పాలనలో కార్పొరేట్లకు వరాలు

- సిపిఎం జిల్లా కన్వీనర్ రాజశేఖర్

ప్రజాశక్తి - పెద్దాపురం

కేంద్రంలో బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై భారాలు మోపుతూ కార్పొరేట్లకు లక్షల కోట్లు వరాలుగా అందిస్తుందని సిపిఎం జిల్లా కన్వీనర్ ఎం రాజశేఖర్ అన్నారు.గురువారం స్థానిక వరహాలయ్యపేటలోని యాసలపు సూర్యారావు భవనంలో డి.క్రాంతి కుమార్ అధ్యక్షతన జరిగిన సిపిఎం మండల విస్తృత స్థాయి సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఆదాని ప్రభుత్వంగా మారిపోయిందన్నారు. ఎప్పటికప్పుడు ప్రజలపై లక్షల కోట్లు భారాలు మోపుతూ ఆ కోట్లు కార్పొరేట్లకు రాయితీల పేరుతో కట్టబెడుతుందన్నారు. రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వం,ప్రతిపక్షంలో ఉన్న తెలుగుదేశం పార్టీ, జనసేన పార్టీలు కేంద్రం చెప్పినట్టల్లా ఆడుతున్నాయ న్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ రంగ సంస్థలను అమ్మేస్తున్నా ఈ పార్టీలు కిమ్మ నడం లేదన్నారు. కేంద్రంలో బిజెపి నిరంకుశ పాలన పైనా ఆదాని అవినీతిపైన, వైసిపి అరాచకాలపైనా సిపిఎం ఆధ్వర్యంలో పోరాటాలు జరుగుతున్నాయన్నారు. సమావేశంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు దువ్వా శేష బాబ్జి,కరణం ప్రసాదరావు, మండల కార్యదర్శి నీలపాల సూరిబాబు,ఎస్ శ్రీనివాస్,గడిగట్ల సత్తిబాబు,ఎన్ నరసింహమూర్తి, జి పెంటయ్య, డి.కృష్ణ, ఆర్ వీర్రాజు, సుబ్బలక్ష్మి, సత్యవతి, రమేష్,రాంబాబు, హనుమంత్, అప్పన్న,చల్లా విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. **పిడిపి 400**

వినియోగదారుల హక్కులపై

అవగాహన పెంచుకోవాలి

ప్రజాశక్తి కాకినాడరూరల్

వస్తువులు, సేవల నాణ్యత సామర్థ్యం, స్వచ్ఛత, ధర, ప్రమాణం వంటి సమాచారాన్ని తెలుసుకోవడమే వినియోగదారుల హక్కులని వీటిపై ప్రతి ఒక్కరూ అవగాహన పెంచు కోవాలని భమిడి శివ శంకర సత్యనారా యణ మూర్తి పేర్కొన్నారు. ఇందిరా కాలనీలో మండల న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వ ర్యంలో జరిగిన అవగాహన కార్యక్ర మంలో ఆయన మాట్లాడారు. వినియోగ దారులకు వస్తువుల కొనుగోలులో లేదా సేవలు పొందడంలో ఏమైనా అన్యా యానికి గురైతే వినియోగదారుల పోరాలకు ఫిర్యాదు చేస్తే 90 నుండి 150 రోజుల పరిమిత వ్యవధిలో న్యాయం జరుగుతుందని మూర్తి తెలిపారు. ఈ సందర్భంగా' మేలు కొలుపు' మాసపత్రికను పంపిణీ చేశారు. అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో స్థానికులు పాల్గొన్నారు.

ధ్వజస్తంభ నిర్మాణానికి రూ.50వేలు అందజేత

ప్రజాశక్తి - కాజులూరు

ప్రతి మానవుడు ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని జనసేన రామ చంద్రపురం నియోజకవర్గ ఇన్చార్జి పోలిశెట్టి చంద్రశేఖర్ అన్నారు. శ్రీరామ నవమి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన కాజులూరులో తాబి సీతారామచంద్ర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఇటీవల శివాలయంలో ధ్వజస్తంభం నేలకొర గడంతో దాని స్థానే ధ్వజస్తంభ నిర్మాణానికి ఆయన రూ.50 వేలు అందజేశారు. కార్యక్రమంలో యాల్ల వేణు గోపాలరావు, సంపతి సత్యనారాయణ మూర్తి, పెడ్డిరెడ్డి సతీష్, చాగంటి సోమసుందర్ పాల్గొన్నారు.

విశాఖఉక్కు పోరాటానికి 700 రోజులు

ప్రజాశక్తి - కాకినాడ

విశాఖ ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో ప్రారంభించిన ఆందోళన 700 రోజులు పూర్తి చేసుకున్న సందర్భంగా ఏప్రిల్ ఒకటో తేదీన కాకినాడ జిల్లా కేంద్రంలో కేంద్ర కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించాలని సిఐటియు ఆఫీసులో ఐ.ఎఫ్.టి.యు జిల్లా సహాయ కార్యదర్శి గుబ్బల ఆది నారాయణ అధ్యక్షతన జరిగిన సన్నాహక సమావేశంలో కేంద్ర కార్మిక సంఘాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, ఎఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ప్రసాద్, టి.ఎన్.టి.యు.సి కాకినాడ నగర అధ్యక్షులు గదుల సాయిబాబు, ఐ.ఎన్.టి.యు.సి కాకినాడ జిల్లా అధ్యక్షులు తాళ్లూరి రాజు మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంటుకు గుండెకాయలాంటి బ్లాస్ట్ ఫర్నేస్ -3ని 14 మాసాల నుంచి మూసివేసి కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విశాఖ స్టీలును దొడ్డిదారిన బలహీనపర్చడానికి కుట్ర చేస్తున్నదని విమర్శించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఒక్కదానికే రైల్వే ర్యాక్‌లు ఇవ్వకుండా కేంద్రం అడ్డుపడుతున్నదన్నారు. కార్మికులకు, ఆఫీసర్లకు పెరగవలసిన జీతాలు 2017 నుంచి పెంచకుండా, కోవిడ్ ను అడ్డంపెట్టుకొని కార్మికులకు పదోన్నతులు పూర్తిగా నిలిపివేశార న్నారు. ఈ సమస్యలను పరిష్కరించవలసిన డైరెక్టర్ పర్సనల్ పోస్టును, ఉత్పత్తి చూడవలసిన డైరెక్టర్ అపరేషన్ ను రెండేళ్ల నుండి ఎందుకు నియమించ లేదని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. స్టీల్ ఉత్పత్తి గురించి తెలియని అధికారులను తెచ్చి సిఎండిగా విశాఖఉక్కు పరిశ్రమపై కేంద్ర ప్రభుత్వం రుద్దిందన్నారు. ప్లాంట్‌ను నష్టాల్లో చూపించి తొందరగా పోస్కోకు, కార్పొరేట్లకు అమ్మాలనే దుర్మార్గమైన కుట్ర చేస్తోందన్నారు. తక్షణమే విశాఖ ఉక్కు పరిశ్రమకు సొంత ఘనులు కేటాయించాలని డిమాండ్ చేశారు. గుర్తింపు సంఘంతో సైతం చర్చింకుండా ఏకపక్ష నిర్ణయాలు చేయడాన్ని ఖండించారు. రాష్ట్రంలో అధికారంలోవున్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కేంద్రం చేస్తున్న దుర్మార్గ చర్యలను ఎక్కడా వ్యతిరేకించకుండా సహకరిస్తుందని విమర్శించారు. పైగా విశాఖ స్టీల్ ప్లాంట్ భూములు 4వేల ఎకరాలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వాలని బేరం పెట్టడం ద్వారా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇద్దరూ కలసి విశాఖ స్టీల్ ప్లాంటును బలహీనపరచి పోస్కో, అదానీలకు కట్టబెట్టాలని తీవ్రంగా కుట్ర చేస్తున్నారన్నారు. విశాఖ ఉక్కును పరిరక్షిం చుకునే పోరాటానికి రాష్ట్రవ్యాప్తంగా కార్మికవర్గం, రైతాంగం,ప్రజాసంఘాలు, ప్రజలు, వర్తక వ్యాపార వర్గాలు మద్దతు ఇవ్వాలని కోరారు. ఏప్రియల్ 1 వ తేదీన విశాఖ ఉక్కు పరిశ్రమ పరిరక్షణ కోసం-కేంద్ర విధానాలకు వ్యతిరేకంగా కేంద్ర కార్మిక సంఘాలు పూలే విగ్రహం వద్ద చేసే ధర్నాలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్ష, ఉపాధ్యక్షులు పలివేల వీరబాబు, మెడిశెట్టి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న గుబ్బల ఆదినారాయణ



నూతన అధ్యక్షుడు దుర్గాప్రసాద్‌తో యూనియన్ సభ్యుల సంబరాలు

లారీ స్టాండ్ అధ్యక్షునిగా పబ్బినీడి విజయం

- ప్రశాంతంగా ముగిసిన యూనియన్ ఎన్నికలు

ప్రజాశక్తి - సామర్లకోట

పట్టణంలో అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహించే లారీ స్టాండ్ అసోసియేషన్ అధ్యక్ష పదవి ఎన్నిక గురువారం ప్రశాంత వాతావరణంలో జరిగింది. అధ్యక్ష పదవికి మాజీ కార్యదర్శి ముత్యం రాజబాబు పబినీడి దుర్గాప్రసాదులు పోటీలో ఉండగా వారికి గాను ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం నాలుగు గంటల వరకు పోలింగ్ నిర్వహించారు. అసోసియేషన్ పరిధిలో మొత్తం 358 ఓట్లు ఉండగా వాటిలో 353 ఓట్లు పోలయ్యాయి. కాగా ముత్యం రాజుబాబు కన్నా పబ్లిడి దుర్గాప్రసాద్‌కు 70 ఓట్లు అధికంగా రావడంతో దుర్గాప్రసాద్ అధ్యక్షులుగా ఎన్నికయ్యారు. అసోసియేషన్ పోలింగ్ సందర్భంగా ఉదయం నుంచి స్థానిక సీఐ కె.దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో ఎస్ఐ లోవరాజు ట్రాఫిక్ ఎస్ఐ గరగా రావు తదితరులు లారీ స్టాండ్ పోలింగ్ బూత్ వద్ద వారి సిబ్బందితో బందోబస్తును నిర్వహించారు. కాగా ఓట్లు లెక్కింపు అనంతరం విజయం సాధించిన దుర్గాప్రసాద్ లారీ స్టాండ్ ఆవరణలో ఉన్న వినాయక ఆలయంలో ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. అనంతరం పరిసర ప్రాంతాల్లో విజయోత్సవ ర్యాలీని నిర్వహించారు.



పోటీల్లో పాల్గొన్న ఎడ్ల జత

ఉత్సాహంగా ఎడ్ల బండి పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

పెద్దాపురం మండలం మరలావ గ్రామ యువత ఆధ్వర్యంలో శ్రీరామనవమి సందర్భంగా గురువారం ఎద్దుల బండ్ల పోటీలు నిర్వహించారు.మరలావ - వీరవరం రహదారిలో అత్యంత ఉత్సాహంగా జరిగిన ఈ పోటీల్లో 10 ఎద్దుల బండ్లు పాల్గొన్నాయి. ఈ పోటీలో గోలి కృష్ణ బాబు(గోనేడ), ప్రథమ బహుమతి, బుదిరెడ్ల చందర్రావు(వాసు) (మరలా వ)ద్వితీయ బహుమతి,పి చంటి బాబు (మరలావ)తతీయ బహుమతులు సాధించారు. అనంతరం జరిగిన బహుమతి ప్రధానోత్సవ సభలో హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు ముఖ్య అతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో జడ్‌పిటిసి గవరసాన సూరిబాబు,వైస్ ఎంపిపి మిర్యాల రాజా, కామన రామకృష్ణ, కాతా శంకర్రావు, కనపర్తి సీమ దొర, ఆకుల వీరబాబు పాల్గొన్నారు.



విజేతలకు బహుమతులు అందజేస్తున్న దొరబాబు



పద్మశ్రీ చంద్రశేఖర్‌ను సత్కరిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు

పద్మశ్రీ చంద్రశేఖర్‌కు వాకర్స్ సత్కారం

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ పురస్కారాన్ని అందుకున్న కిరణ్ కంటి ఆసుపత్రి వ్యవస్థాపకులు సంకురాత్రి చంద్రశేఖర్‌ను బోట్ క్లబ్ ఉద్యానవనం వద్ద వాకర్స్ సంఘ అధ్యక్షులు అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా అడబాల మాట్లాడుతూ సంకురాత్రి చంద్రశేఖర్‌కు ప్రతిష్టాత్మకమైన పద్మశ్రీ పురస్కారం లభించడం కాకినాడ నగరానికి గర్వకారణం అన్నారు. దశాబ్దాల తరబడి వేలాదిమందికి కంటిచూపునిస్తూ నిస్వార్ధంగా చేస్తున్న సేవలకు ప్రతిఫలం పద్మశ్రీ పురస్కారం అని అన్నారు. ఈ సందర్భంగా వినియోగదారుల వివాదాల పరిష్కార కమిటీ సభ్యులు న్యాయవాది కే .శ్రీనివాస్, సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు, న్యాయవాది రవిశంకర్ పట్నాయక్, డాక్టర్ శిరీష, ఎస్. శ్రీ నగేష్, ఓం నమశ్శివాయ, రేలంగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు, అడబాల సత్యనారాయణ ప్రబుద్ధులు చంద్రశేఖర్ ను ఘనంగా సత్కరించారు.

కార్టూ'నిజం'



అంటే అదానీ, అంబానీలపై ఆధారపడేలా చేస్తారు కదా సార్..!!

కన్నుల పండువగా సీతారాముల కల్యాణం



అన్నవరంలోకల్యాణంలో ఇఒ ఆజాద్, చైర్మన్ ఐ వి రోహిత్ . (ఇన్‌సెట్‌లో)గ్రామోత్సవం

ప్రజాశక్తి - అన్నవరం

శ్రీ రామ నవమి సందర్భంగా దేవస్థాన అధికారులు గురువారం అన్నవరం కొండపైన రామాలయం పక్కన సత్య దేవుని వార్షిక కళ్యాణ వేదిక వద్ద కళ్యాణం నిర్వహించారు దేవస్థానం ఇఒ ఆజాద్, చైర్మన్ ఐవి రోహిత్ ల ఆధ్వర్యంలో సీతారాముల వారికి దేవస్థానం రుత్వికులు సాంప్రదాయబద్ధంగా కళ్యాణ తంతు ప్రక్రియ పూర్తి చేశారు సీతారాముల వారి దివ్య కళ్యాణ మహోత్సవాన్ని వీక్షించిన భక్తులకు తాటాకు విసిన కర్రలు, తలంబ్రాలు, వడపప్పు పానకం ప్రసాదాన్ని పంపిణీ చేశారు. అపరిమితంగా అన్నదానం వితరణ చేశారు. తొలుత కొండ దిగువన నిర్వహించిన గ్రామోత్సవ సేవ వీక్షించిన గ్రామస్తులను ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఏసీ రమేష్ బాబు పాలక మండల సభ్యులు పేరూరి బద్రి నారాయణ దలే సూర్యనారాయణ నక్క అశ్విని పాల్గొన్నారు. **పెదపూడి:** మండలం గొల్లలమామిడాడలో కొలువైన శ్రీ కోదండ సీతారాముని కల్యాణం కన్నుల పండువగా నిర్వహించారు. గురువారం తెల్లవారు జాము నుంచి వివిధ దూర ప్రాంతాల నుంచి వచ్చిన యాత్రికులతో ఆలయ ప్రాంగణం కిటకిటలాడింది. ఉదయం 11.20 గంటలకు స్వామి వారిని కల్యాణ వేదిక వద్దకు తీసుకొచ్చారు. ప్రభుత్వం తరుపున జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా, ఆమె భర్త అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా దంపతులు, ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణరెడ్డి ఆదిలక్ష్మి దంపతులు సీతారాములకు పట్టువస్త్రాలు తలంబ్రాలను సమర్పించారు. ముఖ్యమంత్రి ముఖ్య సలహాదారుడు ఆజేయ్ కల్లామ్ స్వామి వారిని దర్శించుకుని కల్యాణంలో కూర్చున్నారు. ఎంఎల్ఎ సూర్యనారాయణరెడ్డితోపాటు, పలువురు భక్తులు స్వామి వారికి మంచి ముత్యాలు తలంబ్రాలుగా సమర్పించారు. ఆలయ ధర్మకర్త ఇంటి నుంచి మంచి ముత్యాలు, తలంబ్రాలు, 9 రకాల పండ్లు, పుష్పాలు, పట్టు వస్త్రాలను పల్లకిలో ఊరేగింపుగా.వేదిక వద్దకు తీసుకొచ్చారు. ఘనంగా 12.30 గంటలకు ప్రారంభమైన కల్యాణం, 2.30 గంటలకు మంచిముత్యాలు తలంబ్రాలతో ముగిసింది. రామయ్య తండ్రి కల్యాణాన్ని భక్తులు కనుబారా తిలకించారు.కల్యాణానికి వచ్చిన భక్తులకు ఆలయ అధికారులు మంచి ముత్యాలు తలంబ్రాలు, బియ్యం పంపిణీ చేశారు.



జి.మామిడాడలో కాకినాడ, అంబేద్కర్ కోనసీమ జిల్లాల కలెక్టర్లు కృతికా శుక్లా, హిమాన్షు శుక్లా, ఎమ్మెల్యే సూర్యనారాయణరెడ్డి దంపతులు

మహారాణి సత్రంలో మహా అన్నదానం

పెద్దాపురం శ్రీ రాజా వత్సవాయి బుచ్చి సీతయ్యమ్మ మహారాణి సత్రంలో గురు వారం శ్రీ రామనవమి సందర్భంగా సత్రం ఇఒ కాట్నం జగన్మోహన్ శ్రీనివాస్ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించి మహిళలకు జాకెట్లు, గాజులు, విసనకర్రలు పంపిణీ చేశామన్నారు. ఆప్కో మాజీ డైరెక్టర్ ముప్పన వీర్రాజు, మాజీ మున్సిపల్ చైర్మన్ ముప్పన శ్యామలాంబ తదితరులు పాల్గొన్నారు.



మహారాణి సత్రంలో శ్రీరామనవమి ఉత్సవం

నేరాలు ఘోరాలు

గుర్తు తెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని కూళ్ల పంచాయతీ పరిధిలో గల తమ్మయ్యపాలెంలో సుమారు 40 సంవత్సరాల వయసు గల గుర్తుతెలియని వ్యక్తి మృత దేహాన్ని పోలీసులు లభ్యమైంది. పరిసర ప్రాంతాల్లో వ్యక్తి అదృశ్యమైన సంఘటన ఏదైనా చేసుకుంటే సమాచారం ఇవ్వాలని పోలీసులు గురువారం తెలిపారు దీనిపై కె.చిరంజీవి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

వివాహితపై అత్యాచార యత్నం

ప్రజాశక్తి-మండపేట

వివాహితను బెదిరించిన వ్యక్తిపై పట్టణ పోలీసులు గురువారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని ఏడిద కొత్తూరుకు చెందిన బొక్కా దుర్గా భవాని పట్టణంలోని పాటిమీద వున్న తన తల్లి ఇంటికి బుధవారం వచ్చింది. ఆరోజు మధ్యాహ్నం ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఆమె బంధువైన ముత్యాల స్వామి ఇంట్లోకి ప్రవేశించి ఆమెను అత్యాచారయత్నం చేశాడు. దుర్గాభవాని తల్లి రావడంతో కడుపుమీద తన్ని ఇంటి కిటికీ అద్దాలు పగులగొట్టి నీ అంతు చూస్తానని ముత్యాలస్వామి బెదిరించాడని భవాని ఇచ్చిన ఫిర్యాదుపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ అశోక్ తెలిపారు.

కట్నం వేధింపుల కేసు నమోదు

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

కట్నం వేధింపులపై సామర్లకోట పోలీస్ స్టేషన్లో కేసు నమోదైంది. మండలంలోని చంద్రంపాలెం గ్రామానికి చెందిన మానుపూడి ప్రశాంతి తన భర్త నూక రాజు అదనపు కట్నం తెమ్మని మానసికంగా, శారీ రకంగా వేధింపులకు గురి చేస్తున్నాడని స్థానిక పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసింది. ఈ మేరకు ఆమె భర్త జి.మేడపాడుకు చెందిన మానుపూడి నూక రాజుపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

పశువధను అడ్డుకున్న పోలీసులు ఇద్దరి అరెస్ట్

ప్రజాశక్తి-రామచంద్రపురం

పశువధను అడ్డుకుని పోలీసులు ఇద్దరు వ్యక్తులను అరెస్ట్ చేశారు. వివరాలు ఇవి.. రామచంద్రపురం కాంప్లెక్స్ వెనుక వున్న బోల ఆశయ్య పాక నందు దొంగిలించి తీసుకొచ్చిన ఆవులను వధించి వాటి మాంసం ని రాజబాబు నగర్ లో గల మాంసం దుకాణాలకు అమ్ముతున్నారని పోలీసులకు సమాచారం అందింది. దీంతో రామచంద్రపురం ఎస్ఐ డి. సురేష్ బాబు సిబ్బందితో దాడి చేశారు. ఈ దాడిలో నుండి ఆరు ఆవులను ఒక ఎద్దును స్వాధీనం చేసుకున్నారు. నిందితులు గంధం ఏసు బాబు, బోల ఆశయ్యలను అదుపులోకి తీసుకొని వారి పై యానిమల్ యాక్ట్ కేసు నమోదు చేశారు. ఆరు ఆవులను, ఒక ఎద్దును బొబ్బిలంక గోశాలకు తరలించారు. దీనిపై కేసును ఎస్ఐ డి సురేష్ బాబు దర్యాప్తు చేస్తున్నారు.



విద్యాసంస్థల యాజమాన్యాన్ని విచారిస్తున్న అధికారులు

బాలిక మృతిపై విచారణ

ప్రజాశక్తి - కాకినాడ రూరల్

సామర్లకోట మండలం ఉండూరు కటిసి విద్యాసంస్థల్లో రెండవ తరగతి చదువుతున్న జార్ఖండ్ రాష్ట్రం హంత జిల్లా కుంతీ గ్రామానికి చెందిన సోనా కుమారి అనే పదకొండు సంవత్సరాల వయసుగల బాలిక అస్వస్థతకు గురై సోమవారం చికిత్స పొందుతూ మృతి చెందిన విషయం పాఠకులకు విదితమే బాలిక కేటీసీ విద్యాసంస్థల్లో గత ఏడాది చేరి అక్కడే హాస్టల్లో ఉంటున్నది. రెండు రోజులుగా జ్వరం తగ్గకపోవడంతో సమీపంలో ఉన్న మెడికవర్ ఆసుపత్రికి తరలించి చికిత్స ప్రారంభించినప్పటికీ ఫలితం లేక మృతిచెందింది. అనంతరం ఆసుపత్రి నిబంధనల మేరకు బాలిక మృతదేహాన్ని కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రి ద్వారా జిల్లా విద్యాశాఖ అధికారి, ఐసిడిఎస్, పోలీస్ అధికారులకు సమాచారం అందడంతో జిల్లా అధికారులు ఆదేశాల మేరకు ఉండూరు చేరుకొని కేటీసీ విద్యాసంస్థల యాజమాన్యంతో విచారణ నిర్వహించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో మెడికో లీగల్ కేసులో భాగంగా అనుమానాస్పదస్థితిలో మృతి చెందినట్లు అవుట్ పోస్ట్ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. మృతి చెందడానికి దారితీసిన పరిస్థితులపై కేటీసీ విద్యా సంస్థల యాజమాన్యం తోను, బాలిక తల్లిదండ్రులతోను అధికారులు విచారణ నిర్వహించారు. ఈ విచారణలో జిల్లా విద్యాశాఖ అధికారిని అన్నపూర్ణ జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ కె ప్రవీణ, తిమ్మాపురం ఎస్ఐ నాగార్జున రాజు ఏఎస్ఐ సత్య నారాయణ రాజు, ఎంఇఒ వైవి శివరామకృష్ణ పాల్గొన్నారు.

షార్ట్ సర్క్యూట్‌తో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - కాజులూరు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్ తణుకు వాడ గ్రామంలో గురువారం తాటాకు ఇల్లు దగ్ధమైనట్లు గ్రామస్తులు, రెవెన్యూ అధికారులు తెలిపారు. దెయ్యాల సత్తిబాబు దెయ్యాల దుర్గా లక్ష్మీ కుటుంబాలు నివసిస్తున్న తాటాకు ఇంటికి గురువారం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు వ్యాపించాయి. దీంతో గ్రామస్తులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించడంతో ప్రమాద స్థలానికి చేరుకున్న అగ్నిమాపక సిబ్బంది మంటలను ఆర్పివేశారు. ఈ ప్రమాదంలో రూ.రెండు లక్షల వరకు ఉంటుందని రెవెన్యూ అధికారులు తెలిపారు. సంఘటన స్థలాన్ని మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ, రెవెన్యూ అధికారి వేగేశ్వరరావు, సర్పంచ్ నరాల సుబ్బారావు, స్థానిక నాయకులు పరిశీలించారు.

మహిళ అదృశ్యంపై కేసు నమోదు

ప్రజాశక్తి - యానాం

యానాం నియోజకవర్గ పరిధిలోని మహిళ అదృశ్యంపై గురువారం యానాం పోలీసులు కేసు నమోదు చేశారు. యానాం జిక్రియ నగర్లో నివాసం ఉంటున్న రాచకొండ ఆదిలక్ష్మి (45) అనే మహిళ ఈ నెల 25 తేదీన ఇంటి నుండి వెళ్లిపోయిందని ఆమె కోసం వెతికినా ఫలితం లేకపోవడంతో రాచకొండ సూర్యవతి ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ శేరు నూకరాజు తెలిపారు.

టెన్త్ విద్యార్థులకు యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ అండ

- మోడల్ టెస్ట్ పేపర్లు పంపిణీ
- ప్రజ్ఞ వికాస పరీక్షలు నిర్వహణ
- ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రోత్సాహం

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

ఉపాధ్యాయ ఐక్య ఉద్యమాల్లో చురుకైన పాత్ర వహిస్తూ ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్ల హక్కుల సాధనకు కృషి చేస్తున్న యుటిఎఫ్ 'చదువుతూ పోరాడు, చదువుకై పోరాడు' అనే నినాదంతో విద్యార్థుల సమస్యలపై నిరంతరం పోరాటాలు సాగిస్తోన్న ఎస్ఎఫ్ఐలు సంయుక్తంగా విద్యార్థుల మెరుగైన చదువుల కోసం కూడా కషి చేస్తున్నాయి. ముఖ్యంగా పదో తరగతి పిల్లలకు అండగా నిలుస్తున్నాయి. వచ్చే నెల 3 నుంచి 18వ తేదీ వరకు పదో తరగతి పరీక్షలు నిర్వహిస్తున్నారు. దింతో విద్యాశాఖ నూరు శాతం ఉత్తీర్ణత సాధనకు, మెరుగైన ఫలితాలే లక్ష్యంగా కార్యాచరణ అమలు చేస్తోంది.

ప్రజ్ఞ వికాస పరీక్షకు విశేష స్పందన

ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ (యుటిఎఫ్), భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) ల ఆధ్వర్యంలో ఈనెల 10, 11, 12 తేదీల్లో కాకినాడ జిల్లా వ్యాప్తంగా పదో తరగతి పిల్లలకు నిర్వహించిన ప్రజ్ఞా వికాస పరీక్షకు విద్యార్థుల నుంచి విశేష స్పందన లభించింది. జిల్లాలో కాకినాడ, కాకినాడ రూరల్, పిఠాపురం, తుని, సామర్లకోట, పెద్దాపురం, తాళ్లరేవు, కరప తదితర 19 మండలాల పరిధిలో 200 హై స్కూళ్లలో నిర్వహించిన ఈ పరీక్షకు దాదాపు 8 వేల మంది హాజరయ్యారు. విద్యార్థుల్లో దాగివున్న మేధస్సును వెలికి తీయడం కోసం, పదో తరగతి పరీక్షలకు సన్నద్ధం చేయాలనే ఉద్దేశంతో ఈ పరీక్షలు నిర్వహించారు.వారిని చదువుల్లో మరింతగా ప్రోత్సాహించేందుకు కాకినాడ నగరం పరిధిలో పరీక్షల్లో గెలుపొందిన విద్యార్థులకు మెమొంటోలు, సర్టిఫికెట్లను ప్రధానం చేసారు. పరీక్షలకు ఏ విధంగా సన్నద్ధం కావాలి, పరీక్షలు రాసే పద్ధతులపై అవగాహన కల్పించారు.



ప్రజ్ఞ వికాస పరీక్షల్లో విజేతలైన విద్యార్థులతో యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐ నాయకులు

సంక్షేమ విద్యార్థులకు మోడల్ టెస్ట్ పేపర్లు

యుటిఎఫ్, ఎస్ఎఫ్ఐల ఆధ్వర్యంలో జిల్లాలో ఇటీవల పిల్లలకు సామర్లకోట, పెద్దాపురం, ప్రత్తిపాడు, జగ్గంపేట, పెద్దమల్లాపురం, పాండవులపాలెంలలో సాంఘిక సంక్షేమ వసతి గృహాలు, గిరిజన సంక్షేమ హాస్టళ్లలో సుమారు 100 మందికి స్టడీ మెటీరియల్‌ను, మోడల్ టెస్ట్ పేపర్లను అందించారు. పదో తరగతి పరీక్షల్లో విద్యార్థులు మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలనే ఉద్దేశంతో ఉచితంగా అందించారు. ప్రభుత్వ విద్యారంగాన్ని కాపాడుకోవడం కోసం ఎస్ఎఫ్ఐ, యుటిఎఫ్ సంఘాలు ముందుటాయని ఇటువంటి కార్యక్ర మాల ద్వారా నిరూపిస్తున్నారు. కేవలం పోరాటాల్లోనే కాకుండా పేద విద్యార్థులకు సహకార అందించడంలోనూ ముందుంటున్నాయి.



మంచి మార్కులు సాధించాలానే ఉద్దేశంతోనే

విద్యార్థులు పదో తరగతి పరీక్షల్లో ప్రణాళికబద్ధంగా చదివి మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించాలానే ఉద్దేశ్యంతోనే వారికి తోర్పాటును అందిస్తున్నాం. చదువుల్లో మరింత ప్రోత్సాహం అందించడమే మా లక్ష్యం. విద్యార్థులు బాధ్యతగా, బాగా చదివి తల్లి దండ్రులకు పేరు తీసుకుని రావాలి.

టి.చక్రవర్తి, యూటీఫ్ జిల్లా కార్యదర్శి, కాకినాడ



చదువు కోసం పోరాటం చేయాలి

విద్యార్థుల్లో ఉన్న ప్రతిభను వెలికి తీయడం కోసమే జిల్లా వ్యాప్తంగా అన్ని పాఠశాలల్లో నిర్వహించిన ప్రజ్ఞ వికాస పరీక్షలకు అనేకమంది ఉత్సాహంగా పాల్గొ న్నారు. ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపా డుకోవడం అందరి బాధ్యత. అందుకే విద్యార్థులు చదువు కోసం పోరాటాలు సాగించాలి.

ఎం.గంగా సూరిబాబు,ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి



పరీక్షలు చాలా ఉపయోగ పడ్డాయి

ఎస్ఎఫ్ఐ, యూటీఫ్ ఆధ్వర్యంలో నిర్వ హిం చిన ప్రజ్ఞ వికాస పరీక్షలు మాకు చాలా ఉపయోగపడ్డాయి. పరీక్షలు ధైర్యంగా రాసే విధంగా సిద్ధంగా ఉన్నాం. మంచి మార్కులు సాధించేందుకు కష్ట పడుతున్నాం.

గంజి రాజు, పదో తరగతి విద్యార్థి, మెక్లారిన్ హైస్కూల్, కాకినాడ



పల్లేటి బసవయ్య (ఫైల్)

గుండెపోటుతో రైతు కూలీ సంఘం నేత మృతి

ప్రజాశక్తి- రామచంద్ర పురం

అఖిల భారత రైతు- కూలీ సంఘం ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాయకులు పల్లేటి బసవయ్య (70) గురు వారం గుండెపోటుతో మృతి చెందారు. ఆయన మృతికి సిపిఐ (ఎంఎల్) న్యూ డెమోక్రసీ, అఖిల భారత రైతు- కూలీ సంఘం, పిడిఎస్ యూ నాయకులుసంతాపాన్ని తెలియ చేశారు. ఈ సందర్భంగా జిల్లా నాయకులు సిద్ధూ మాట్లాడుతూ బసవయ్యకు ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారని కాకినాడ జిల్లా, కరప మండలం, గొర్రెపూడి ఆయన స్వగ్రామం అని వివరించారు. దళిత కుటుంబానికి చెందిన ఆయన సుదీర్ఘకాలం దళిత ఉద్యమాల్లోనూ, విప్ల ఉద్యమాలలోనూ పనిచేశారు. 2014 నుండి న్యూ డెమోక్రసీ పార్టీలోను, అఖిల భారత రైతు-కూలీ సంఘం లోను పనిచేస్తున్నారు. తాళ్ళరేవు, కరప మండలాల్లో భూమిలేని నిరుపేదలకు సాల్ట్ భూములు పంపిణీ చేయాలని పోరాటాన్ని సాగించారని. గోకవరం మండలం గంగంపాలెం గ్రామంలోని సీలింగ్ భూముల కోసం సాగిన పోరాటంలోను, ఏజెన్సీలో ఆదివాసి భూ పోరాటాలలోను ఆయన క్రియాశీలకంగా పాల్గొన్నారు. జిల్లాలో కార్మిక హక్కుల కోసం సాగిన పోరాటాలలో ఆయన క్రియసీలకంగా పాల్గొన్నారు. గ్యాస్ డెలివరీ కార్మికుల అక్రమ తొలగింపు వ్యతిరేకంగా సాగిన ఉద్యమాలలో ఆయన పాల్గొన్నారు. వివిధ ప్రజా సంఘాలు సాగించిన ప్రజా ఉద్యమాలలో ఆయన పాత్ర గణనీయమైనది. ఆయన, పీడిత, తాడిత వర్గాల విముక్తి కోసం విప్లవోద్యమంలో తన వంతు కషి సాగించారు. సంతాపం తెలిపిన వారిలోఎం దుర్గాప్రసాద్ న్యూడెమోక్రసీ జిల్లా కార్యదర్శి,పీ డీ ఎస్ యూ జిల్లా అధ్యక్షుడు బి. సిద్ధూజి సూరిబాబు ఉన్నారు.

బసవయ్య మృతికి సిపిఎం సంతాపం

ప్రజాశక్తి - కాకినాడ

అఖిల భారత రైతు, కూలీ సంఘం (ఏఐకేఎంఎస్) ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా నాయకులు పల్లేటి బసవయ్య మృతికి సిపిఎం జిల్లా కమిటీ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం.రాజశేఖర్ గురువారం ఒక ప్రకటన విడుదల చేస్తూ బసవయ్య సుదీర్ఘకాలం దళిత ఉద్యమాలలో పనిచేశారని, పేద ప్రజల అభ్యున్నతికి నిరంతరం కృషి చేశారని రాజశేఖర్ నివాళులు అర్పించారు.

యానాం వార్తలు

ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు విడుదల చేయాలి

ప్రజాశక్తి - యానాం

గురువారం జరిగిన అసెంబ్లీ సమావేశంలో ఎంఎల్ఏ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ మాట్లాడుతూ 2011 నుండి విద్యా శాఖలో పనిచేస్తున్న సుమారు 20 మంది ఔట్ సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు విడుదల చేయాలని కోరారు. దానికి హోం మంత్రి సమాధానం ఇస్తూ ప్రభుత్వ ఉత్తర్వులు లేకుండా జాయిన్ అయిన వారిని తొలగించమని ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినా ఎందుకు ఇప్పటి వరకు తొలగించలేదని ప్రశ్నించారు. దానికి ఎంఎల్ఏ అశోక్ ప్రస్తుత విద్యాశాఖ అధికారిని దీనికి సంబంధించి వివరణ కోరగా మాజీ మంత్రి ఒత్తిడితోనే వారిని విధుల్లో కొనసాగించాల్సి వచ్చిందని తెలిపారన్నారు. వారు చేసిన తప్పులకు ఉద్యోగులను బలి చేయొద్దని, గత కొన్ని ఏళ్లుగా విద్యే జీవనోపాధిగా చేస్తున్న ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు తగిన న్యాయం చేయాలని, తక్షణమే జీతాలు చెల్లించాలని కోరారు. హోం మంత్రి నమ్మశివాయ అందుకు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.



గవర్నర్‌ను సత్కరిస్తున్న స్పీకర్ సెల్వం, ఎంఎల్ఎ అశోక్

బడ్జెట్ ఆమోదంపై హర్షం

పుదుచ్చేరి 2023 - 24 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మొత్తం బడ్జెట్ ను ఆమోదించినందుకు హర్షం వ్యక్తం చేస్తూ స్పీకర్ ఎంబాలం ఆర్ సెల్వంతో కలిసి స్థానిక యానాం ఎమ్మెల్యే గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ పుదు చ్చేరి లెఫ్టినెంట్ గవర్నర్ తమిళ సై సౌందరరాజన్‌ను మర్యాద పూర్వకంగా కలిసి దుశాలువాతో సత్కరించి కతజ్ఞతలు తెలియజేశారు.

కన్నుల పండువగా సీతారాముల కళ్యాణం

యానాం నియోజకవర్గంలో శ్రీరామనవమి వేడుకలు పురస్కరించుకుని ప్రధాన ఆలయాలకు భక్తులు పోటెత్తారు.స్థానిక చింతా వారి వీధి,కొత్తపేట, ధరియాలతిప్ప,గణపతి నగర్,సామిశెట్టి వారి వీధి, పిల్లరాయ వీధి,కనకాల పేటలో గల రామా లయాలలో కన్నుల పండువగా కళ్యాణం జరి పారు. ఆయా ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ వేడుకలను తిలకించేందుకు ప్రజలు తండోప తండాలుగా తరలి వచ్చారు. అనంతరం నిర్వహించిన అన్న దానంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కష్ణారావు పలు ఆలయాలను దర్శించుకున్నారు.



భక్తులతో చింతా వారి వీధి రామాలయం

ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం ప్రారంభం

నేషనల్ సర్వీస్ స్కీమ్ (ఎన్ఎస్ఎస్) ప్రత్యేక శిబిరాన్ని స్థానిక ఎస్ఆర్కే ఆర్ట్స్ కళాశాల నందు గురువారం ఏర్పాటుచేసిన సమావేశంలో ఆర్ఎఒ ముని స్వామి పాల్గొని ప్రారంభించారు. ఎన్ఎస్ఎస్ రీజనల్ కోఆర్డినేటర్ చింతపల్లి కష్ణ సుధాకర్ మాట్లాడుతూ ఎన్ఎస్ఎస్ యూనిట్ ను ఒకటి, రెండుగా విభజించి ఏడు రోజులపాటు యానాం నియోజకవర్గంలో తమ వాలంటీర్లతో కలిసి వివిధ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. రెండు యూనిట్లకు సంబంధించి ఇద్దరు ప్రోగ్రామ్ ఆఫీసర్లు చెల్లి నరేష్, సిదిరెడ్డి శ్రీనివాస్‌లు ఉంటారన్నారు. అనంతరం మహిళలపై గృహహింస అన్న అంశంపై అవగాహన కార్యక్రమాన్ని ప్రారంభించారు.



సిఎం, గవర్నర్‌లను కలిసిన కేంద్ర ప్రతినిధి బృందం

ఆర్ఆర్‌యు ప్రాంతీయ క్యాంపస్ ఏర్పాటు

కేంద్ర ప్రభుత్వం ఆదేశాలతో రాష్ట్రీయ రక్షా విశ్వవిద్యాలయం (ఆర్ఆర్‌యు) ఆధ్వర్యంలో పుదుచ్చేరిలో ప్రాంతీయ క్యాంపస్‌ను ఏర్పాటు చేసి వివిధ భద్రతా దళాలకు జూన్ 1 నుంచి శిక్షణా తరగతులు నిర్వహిస్తున్నట్లు ఆర్ఆర్‌యు ప్రకటనలో తెలిపింది. ఈ మేరకు పుదుచ్చేరి క్యాంపస్ డైరెక్టర్ డాక్టర్ నందకుమార్ పర్యవేక్షణలో జాతీయ సెక్యూరిటీ, పోలీస్ సిబ్బంది, సెంట్రల్ పోలీస్ సంస్థల దళాలకు అంతర్జాతీయ స్థాయిలో వృత్తి నైపుణ్యాలు మెరుగు పరచడానికి శిక్షణా తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు. పుదుచ్చేరిలోని ఎంఎస్ఎంఇ టెక్నాలజీ సెంటర్లో మౌలిక సదుపాయాలతో ఆర్ఆర్‌యు క్యాంపస్ సిద్ధంగా ఉందని తెలిపారు. దేశవ్యాప్తంగా క్యాంపస్‌లు ఏర్పాటు చేసి యువతకు దేశ భద్రత, పోలీసులు సుదీర్ఘ కాలం పాటు సేవ చేసేం దుకు సిద్ధం చేయాలని ప్రధాని పిలుపునిచ్చారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆర్ఆర్‌యు ప్రతినిధులు గవర్నర్ తమిళసై, సీఎం రంగస్వామి,హెూం మంత్రి నమశ్శివాయం లను కలిసి వివరించారు.



మునిస్వామికి వినతిపత్రం అందజేస్తున్న అసోసియేషన్ సభ్యులు

అసిస్టెంట్ పోస్ట్ ప్రమోషన్ ద్వారానే ఇవ్వాలి

యానాంలో మినిస్టీరియల్ క్యాడర్ అసిస్టెంట్ పోస్టుకు సంబంధించి యుడిసి లకు ప్రమోషన్ పద్ధతిలోనే నియామకం జరగాలని యానాం మినిస్టియల్ స్టాఫ్ అసోసియేషన్ సభ్యులు ఆర్ ఏ ఓ మునిస్వామిని గురువారం కలిసి వినతి పత్రాన్ని అందించారు.లిమిటెడ్ డిపార్ట్మెంటల్ కాంపిటేటివ్ ఎగ్జామి నేషన్ పద్ధతిని ఆపాలని వారు పేర్కొన్నారు. సీనియారిటీ కి సంబంధించిన సమస్యలు తలెత్తుతాయని అందుచేత ఉన్నతాధికారులకు తెలియజేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు బేతాళం కుమార్, ఉపాధ్యక్షుడు రెయ్యా శ్రీనివాసు,సత్య మురళీధర్, షాభాష్, అద్దంకి మల్లికార్జునరావు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.



ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరంలో పాల్గొన్న ఆర్ఏఓ మునుస్వామి

నాటక రంగాన్ని ప్రోత్సహించాలి

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ప్రజల జీవితాల్లో విప్లవాత్మక మార్పులు తెచ్చిన నాటక రంగాన్ని ప్రజలు ఆదరించడంతోపాటు ప్రభుత్వం కూడా ప్రోత్సహించాలని నాటక కళాకారుడు ఏ. దక్షిణామూర్తి పేర్కొన్నారు. రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రపంచ రంగస్థల దినోత్సవం నిర్వహించారు. కళాకారుడు కె. పుల్లారావు మాట్లాడుతూ నేడు నాటక రంగం ఆధునికతను సంతరించుకుంటూ సామాజిక, రాజకీయ సమస్యలను సార్వజనీనకంగా రచిస్తూ సమగ్రంగా చూపించే ప్రయత్నం చేస్తున్నామన్నారు. అనంతరం అడబాల రత్న ప్రసాద్ ఆధ్వర్యంలో నాటక రంగ కళాకారులు ఏ. దక్షిణామూర్తి, సిహెచ్. కృష్ణవేణి, కె.పుల్లారావు, పి. సిహెచ్. సత్యనారాయణ, వై. వాసు తదితరులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎస్.శ్రీ నగేష్, రేలంగి బాపిరాజు, చింతపల్లి సుబ్బారావు, వై.కష్ణ, అడబాల సత్యనారాయణ, రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



కళాకారులకు సన్మానం

ఘనంగా వైద్యుల దినోత్సవం

ప్రజాశక్తి కాకినాడరూరల్

రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీలో అడబాల ట్రస్ట్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్స్ జిల్లా అధ్యక్షులు బుద్ధరాజు సత్యనారాయణ రాజు మాట్లాడుతూ సమాజంలోని వివిధ అనారోగ్యాలు, వ్యాధులను నివారించడానికి గాను చికిత్స చేయడంలో 365 రోజులు వైద్యుల కృషి అభినందనీయమన్నారు. అనంతరం డాక్టర్ గౌరీ శేఖర్, డాక్టర్ గుబ్బల లక్ష్మణ ప్రసాద్ లను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో టస్ట్ చైర్మన్ అడబాల రత్న ప్రసాద్, గ్రంథాలయ విశ్రాంతి ఉద్యోగి చింతపల్లి సుబ్బారావు, ఈ కార్యక్రమంలో ఎస్. శ్రీ నగేష్, రాజా, రేలంగి బాపిరాజు ,రాఘవరావు తదితరులు పాల్గొన్నారు.



వైద్యులకు సన్మానం

వృద్ధులకు దుస్తుల పంపిణీ

ప్రజాశక్తి కాకినాడరూరల్

రమణయ్యపేట ఏపీఐఐసీ కాలనీ లో అడబాల ట్రస్ట్ కార్యాలయంలో అడబాల దత్త ధీరజ్ పుట్టినరోజు సందర్భంగా వృద్ధులకు దుస్తులు పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా ఆధ్యాత్మికవేత్త రవిశంకర్ పట్నాయక్ మాట్లాడుతూ మానవీయ బంధాలను పటిష్టం చేసే పుట్టినరోజును ఒక వేడుకగా పేద కుటుంబానికి చెందిన వృద్ధుల సమక్షంలో జరుపుకోవడం హర్షనీయమ న్నారు. ప్రతి ఏటా వచ్చే పుట్టినరోజును ప్రధాన పండుగగా భావించి ఏదైనా సేవా కార్యక్రమం చేయడం వలన దానికి సార్థకత చేకూరుతుందని అన్నారు. పుట్టినరోజును ఆడంబరంగా కాకుండా నిరాడంబరంగా చేసుకు నే మార్పు యువతలో రావడం అభినందనీయమని ఈ సందర్భంగా దత్త ధీరజును పట్నాయక్ అభినందించారు. ఈ కార్యక్రమంలో డి ఎల్ పి భ మిడి శివశంకర్ సత్యనారాయణ మూర్తి ,అడబాల రత్న ప్రసాద్, పరస సత్యనారాయణ, బుద్ధ రాజు సత్యనారాయణ రాజు, రేలంగి బాపరాజు, రాఘవరావు, రాజా తదితరులు పాల్గొన్నారు.



వృద్ధులకు దుస్తులు పంపిణీ చేసిన దృశ్యం

దస్తావేజు పోయినది

నా క్లయింటు అయిన తలారి కమల, భర్త: చిట్టోడు, డో.నెం. 1-180, తిమ్మాపురం, కాకినాడ రూరల్ అను వారు నాకు ఇచ్చిన సంజాయిషీపై యావన్మందికీ తెలియజేయునది ఏమనగా.., నా క్లయింటు తాలూకా అనగా కాకినాడ రూరల్, తిమ్మాపురం గ్రామంలో గల ఇంటి **ఒరిజినల్ క్రియ దస్తావేజు నెం. 315/1991, తేదీ 10-01-1991** జిరాక్సు నిమిత్తం ది.24-03-2023వ తేదీన తిమ్మాపురం నుండి అచ్చంపేట జంక్షన్‌కు వెళ్ళుచుండగా ఎక్కడో పడిపోయినవి. కావున అవి దొరికిన వారు నా క్లయింటుకు గాని క్రింది అడ్రసుకు గాని తెలియజేయగలరు.

ఎం.సత్యనారాయణ, అడ్వకేట్,
డో.నెం. 2-40, పంచాయితీ ఆఫీసు వీధి,
వాకలపూడి, కాకినాడ రూరల్.
సెల్: 99124 60440

నవరత్నాల పాలనలో నవ మోసాలు

ప్రజాశక్తి - కాకినాడరూరల్

ఎన్నికలకు ముందు నవరత్నాలు అని చెప్పి అధికారంలోకి వచ్చిన వైసిపి ప్రభుత్వం నవ మోసాలు ప్రభుత్వంగా మారిందని కాకినాడ రూరల్ మాజీ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి సత్యనారాయణమూర్తి మండిపడ్డారు. 'ఇంటింటికి మీ అనంతలక్ష్మి' 'ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి' కార్యక్రమాల్లో భాగంగా రూరల్ మండల పరిధిలోని ఎపిఎస్‌పి బాపన్న దొర కాలనీలో గురువారం తెదేపా రాష్ట్ర కార్యదర్శి పిల్లి సత్యనారాయణ మూర్తితో కల్సి ఆమె ఇంటింటికి వెళ్లి ప్రజాసమస్యలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కింతాడ శేఖర్ కాళ్ళ శ్రీను ముమ్మిడి కష్ణ చాత్రాతి సాయిబాబా గుబ్బల సత్తిబాబు పడమటి వీరబాబు బొజ్జ భవానిసాంబశివరావు పలివెల గాయత్రి పిల్లి విజయ్ గోపాల్ కోడి సీతారామయ్య తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలోపాల్గొన్న మాజీఎంఎల్ఎ తదితరులు

ప్రజాశక్తి
ప్రతి అక్షరం - ప్రజల పక్షం
పత్రిక పంపిణీలో ఇబ్బందులున్నవారు
ఈక్రింది నెంబర్లను సంప్రదించండి
తూర్పుగోదావరి, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 94432
కాకినాడ, కోనసీమ జిల్లాల సర్క్యులేషన్ వివరాల కోసం
సెల్: 94900 99189

ప్రకటన

నా క్లయింట్ విశాఖపట్నం కాపురస్తులు అయిన **పెదపూడి బ్రహ్మానందం గారి కుమారుడు పెదపూడి శ్రీనివాస్ గారు** నాకు ఇచ్చిన సంజాయిషీపై తెలియచేయునది ఏమనగా,

నా క్లయింట్ పేరున **కడియం వరప్రసాద్ గారు** ది.వి. 15-08-2019వ తేదీన ఈ దిగువ షెడ్యూల్ ఆస్తిని అమ్ముటకు అంగీకరించి ఒక క్రియ అగ్రిమెంట్ వ్రాసి ఇచ్చి ఉన్నారు. సదరు అగ్రిమెంట్ సమయము నందు సదరు వరప్రసాద్ గారు **రూ. 6,00,000/-** సొమ్ము అడ్వాన్సుగా తీసుకుని తదుపరి క్రియ అగ్రిమెంట్ షరతుల ప్రకారము ఆస్తిని నా క్లయింట్ పేరున రిజిస్ట్రీ చేయకుండా వారు 24-07-2020వ తేదీన చనిపోయినారు. వారికి వారసులు అయిన కడియం భవాని వారి మైనర్ పిల్లలు కలరు. సదరు భవాని గారు నా క్లయింట్ సదరు అగ్రిమెంట్ ప్రకారము దస్తావేజు వ్రాయమని పలుసార్లు కోరినను రిజిస్ట్రీ చేసి ఉండలేదు. కావున నా క్లయింట్ రాజమహేంద్రవరం 7వ అదనపు జూనియర్ సివిల్ కోర్టులో **ఓ.ఎస్. నెం. 1006/2022** నెంబరున దావా దాఖలు చేసి ఉన్నారు. సదరు కడియం భవాని మరియు మైనర్ పిల్లలు సదరు దావాను నడిపించుచున్నారు. నా క్లయింట్ పేరున ఉన్న క్రియ అగ్రిమెంట్ మరియు పైన ఉదహరించిన దావాను కప్పిపుచ్చి సదరు కడియం భవాని షెడ్యూల్ ఆస్తిని ఇతరులకు అమ్ముతున్నట్లుగా తెలియ వచ్చినది. కావున ఇందుమూలముగా యావన్మందికి తెలియచేయునది ఏమనగా, షెడ్యూల్ ఆస్తిని గురించి సదరు కడియం భవాని వగైరాలతో ఎవరైనను ఎటువంటి లావాదేవీలు నడిపినను చెల్లవని తెలియచేయడమైనది.

తూర్పుగోదావరి జిల్లా, రాజమహేంద్రవరం జిల్లా రిజిస్ట్రీ, రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్, 6వ వార్డు, సర్వే వార్డ్ నెం.3, బ్లాక్ నెం.10, టి.ఎస్. నెం. 490 & 491, ఖాజీ వీధి, చందా సత్రం వీధి, పాత డోర్ నెం. 8-2-29, కొత్త డోర్ నెం. 6/230B2=C.S. No. 9-14-24, G+1 అంతస్తు గల డాబా ఇల్లు మరియు ACC షెడ్ ఖాళీ స్థలములో తూర్పు వైపు 40 చ॥గ॥లు మరియు ప్రస్తుత డోర్ నెం. 9-13-24/1 (Assessment No. 1064063075) పూర్తిగా తీసివేయబడిన ACC షెడ్ పోను మిగిలిన ఖాళీ స్థలమునకు హద్దులు.

తూర్పు: మునిసిపల్ సందు - 12.0, **దక్షిణం:** మండవిల్లి నానిపండు గారి అపార్ట్‌మెంట్ - 30.0, **పడమర:** నలబాటి పర్వతినాథ్ గారి డాబా ఇల్లు - 12.0, **ఉత్తరము:** మండా సోమాచార్యులు గారి బిల్డింగ్ - 30.0

పై హద్దుల మధ్య 40 చ॥గ॥ల ఖాళీ స్థలము సమస్త ఈజుమెంట్ హక్కులతో సహా.

రాజమహేంద్రవరం
30-03-2023

శ్రీమతి షేక్ హసీనా బేగం, అడ్వకేట్
డో.నెం. 73-3-1/5ఏ, నారాయణపురం, రాజమహేంద్రవరం